# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 11 | ఆగస్టు | 2023 | పేజీలు : 6


## నియోజకవర్గస్థాయి ప్రతిభా పోటీల్లో చెల్పూర్ విద్యార్థుల ప్రతిభ



5లో

# ముత్తారంలో ఇసుక బకాసురుడు

- అధికార పార్టీ ప్రజాప్రతినిధి అండ దండలతో ఒక్కొక్క ట్రాక్టర్ నుంచి నెలకు రూ.5000 వేలు వసూలు చేస్తున్న బకాసురుడు

-ముత్తారం,బేగంపేట వరకు రాత్రి వేళల్లో రెవెన్యూ పోలీస్ స్టేషన్ ముందు నుంచే ట్రాక్టర్ లలో ఇసుక అక్రమ రవాణా పట్టించుకోని రెవెన్యూ పోలీస్‌శాఖ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

ముత్తారం,ఆగస్టు 10 మనం న్యూస్ : అధికారంలో ఉన్నాము కదా మనం ఏం చేస్తే అదే జరుగాలి మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు.మేము అనుకుంటే ఏదైనా చేయగలం అది అక్రమ దందా అయిన లేదా పోలీస్ పైరవ్ లైన మేమే చేయాలి మా దగ్గరికి రాలేదనుకో మీ దందాలు నడువై బిడ్డ అంటూ,మండల కేంద్రానికి చెందిన ఓ అధికార పార్టీ ప్రజాప్రతినిధి వ్యవహరిస్తున్న తీరిది.దీంతో మండల కేంద్రానికి చెందిన ప్రజలు ఆయన వ్యవహార శైలిపై బైటికి చెప్పుకోలేక లో లోపల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో అలాగే ఓడేడు, పారుపల్లి, అడవిశ్రీరాంపూర్, ఖ మ్మంపల్లి గ్రామాలలో మానేరు వాగు ప్రవహిస్తుంది. దీంతో ఆ మానేరు వాగు నుండి ఇసుక

మిగతా 2లో..



## అభయ్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించిన సిపి రెమా రాజేశ్వరి



5లో

# పేదలకు న్యాయం జరిగేలా బాధ్యతగా పనిచేయాలి

### మంత్రి గంగుల కమలాకర్

### 442 మంది విఆర్ఎలకు వివిధ శాఖల్లో నియామక ఉత్తర్వులు అందించిన మంత్రి

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 10 (మనం న్యూస్): విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖలకు కేటాయించిన గ్రామ రెవెన్యూ సహాయకులు పేదలకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని రాష్ట్ర బసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో 442 మంది విఆర్ఏలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిన్నటి వరకు జిల్లాలో గ్రామ రెవెన్యూ సహాయకులు గా విధులు నిర్వహించిన 442 మంది విఆర్ఏ లను ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 81 ద్వారా వారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ ఆఫీసు సబార్డినేట్, హెల్పర్ లు, వార్డు మెంబర్లు గా



ప్రభుత్వం నియమిస్తూ చారిత్మాత్మక నిర్ణయాన్ని తీసుకుందన్నారు. దీంతో విఆర్ఏ ల గౌరవం పెరగడంతో సార్ అని పిలిపించుకునే స్థితికి కేసిఆర్ చేర్చారన్నారు. తెలంగాణ వస్తే ఏమోస్తుంది అని ఎద్దేవా

మిగతా 2లో..

# ముత్తారంలో ఇసుక బకాసురుడు

మొదటి పేజీ తరువాయి..

రాత్రి వేళల్లో అక్రమంగా ఇతర ప్రాంతాలకు ట్రాక్టర్లతో తరలిపోతుంది. ఈ ట్రాక్టర్లపై కన్నేసిన మండల కేంద్రంలోని ప్రజాప్రతినిధి ఒక్కొక్క ట్రాక్టర్‌కు నెలకు రూ.5000 నుంచి 7000 వరకు బెదిరించి వసూలు చేస్తున్నాడని మండల కేంద్రంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అతనికి డబ్బులు ఇవ్వకుంటే రెవెన్యూ అధికారులతో లేదా మైనింగ్ అధికారులతో ఆ ట్రాక్టర్లను పట్టించి ఫైన్ వేస్తున్నట్లు తెలిసింది. దీంతో చేసేదేమీ లేక ఈ గ్రామాలలోని ట్రాక్టర్ల ఓనర్లు నెల నెల ఒక్కొక్క ట్రాక్టర్‌కు 7000 వసూలు చేసి ఆ ప్రజాప్రతినిధికి ఇస్తున్నట్లు తెలుస్తుంది.దీంతో వారి దందా గత సంవత్సరం నుంచి మూడు పూవులు ఆరు కాయలుగా నడుస్తుందట పోలీసులను నేనే చూసుకుంటా రెవెన్యూ మైనింగ్ అధికారులను నేనే చూసుకుంటా..అంటూ ఆ ప్రజాప్రతినిధి ట్రాక్టర్ ఓనార్లకు చెప్పుతుండడంతో అతనే మధ్యవర్తిగా వ్యవహరిస్తూ ఆ డబ్బులు వసూలు చేస్తున్నాడని ట్రాక్టర్ ఓనర్లే తెలుపుతున్నారు. అలాగే రెవెన్యూ కార్యాలయానికి రైతులు వెళ్లిన తహసీల్దార్ తో పని కావాలన్నా ఆ ప్రజాప్రతిని కలిస్తేనే పని ఆవుతుందని లేకుంటే ఆ పని అవటం లేదని రైతులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ కు పోయినా కూడా ఆ ప్రజాప్రతినిధి చెప్తేనే పని అవుతుందని లేకుంటే పనికావడం లేదని ప్రజలు ఆవేదనతో మీడియాకు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ అధిష్టానం



ఆ ప్రజా ప్రతినిధిపై కన్నేసి అతని వ్యవహార శైలి గమనించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. లేకుంటే అధికార పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం కనబడుతుంది.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



వీణవంక-ఆగష్టు 10 (మనం న్యూస్) : మండలకేంద్రంలో 2 కోట్ల 86 లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ ,శాసనమండలి సభ్యులు పాడికౌశిక్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వాడలో సీసీ రోడ్డు, డ్రైనేజితో పాటు అన్నీ రకాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని, వీణవంకను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. అనంతరం ప్రభుత్వ కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీల కుమారస్వామి, ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చదువు జితేందర్‌రెడ్డి, సర్పంచులు బండారి ముత్తయ్య, పోతుల నరసయ్య, సంగ సమ్మయ్య, తాళ్లపెల్లి మహేష్‌గౌడ్, డిప్యూటీ తహసీ ల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తో పాటు పలువురు బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లెడ మీదుగా బస్సులు నడపండి



వీణవంక-ఆగష్టు10 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి కల్లెడ మీదుగా ఎలుబాక గ్రామం నుండి జమ్మికుంటకు ప్రతి రోజు మూడు ట్రిప్పులు ఆర్టీసి బస్సు నడపాలని ఎలుబాక గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు పోలు రాజు అన్నారు. ఈ రూట్‌లో ప్రయాణీకుల సంఖ్య రద్దీగా ఉంటుందని ప్రయాణీకులు ప్రయాణానికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు కరీంనగర్ డిపో మేనేజర్ ఈ రూట్‌లో బస్సులు నడిచేలా చూడాలని పోలు రాజు కోరారు.

## పేదలకు న్యాయం జరిగేలా బాధ్యతగా పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి..

చేసిన వారికి, అభివృద్ధిని ఆచరణ సాధ్యంగా తెలంగాణ ప్రభుత్వం చూపిస్తుందని అన్నారు. నిన్నటి వరకు 11వేల రూపాయల వేతనం పొందిన విఆర్‌ఏ లు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులుగా వారి పోస్టు ప్రకారం పిఆర్సీ పే స్కేల్ ఆదారంగా వేతనం పొందనున్నారన్నారు. నిన్నటి వరకు ఏ గ్రామంలో పనిచేశారో తిరిగి అదే గ్రామంలో సేవలు అందించేలా రెవెన్యూ శాఖలో 155 మందిని జూనియర్ అసిస్టెంట్, వాచ్ మన్, చైన మన్, ఆఫీసు సబార్డినేట్, రికార్డు ఆసిస్టెంట్ లుగా, మెడికల్ ఎడ్యూకేషన్ లో ఇద్దరికి రికార్డు అసిస్టెంట్ లుగా, మిషన్ భగీరథలో 71 మందిని హెల్పర్ లుగా, ఇరిగేషన్ లో 125మందిని లస్కర్ లు, హెల్పర్ లుగా, మున్సిపల్ లో వార్డ్ ఆఫీసర్ లుగా 74 మందికి విధులు కేటాయించే అవకాశాన్ని కల్పించినట్లు వివరించారు. మరో 15 మందిని విద్యార్హతల ప్రకారం ఇతర జిల్లాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కలెక్టర్ బి.గోపి, నగర మేయర్ సునీల్‌రావు, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు,కార్పొరేటర్ తోట రాములు డిపిఓ వీరబుచ్చయ్య ,ఏ ఓ సుధాకర్,వివిధ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నకిలీ ఏజంట్లను ఆశ్రయించి మోసపోవద్దు

### ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 9 (మనం న్యూస్): నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల మోసాలను అరికట్టేందుకు, కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లే యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెన్సీల మాత్రమే ఆశ్రయించాలని పేర్కొన్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లే వారికి నకిలి ఏజెంట్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న ఏజెంట్ల మీద 21 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మోసపోయిన బాధితులు 87126 56411 ను సంప్రదించాలని తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 10 (మనం న్యూస్)ః శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సరఫరా చేసిన చీరలను గురువారం మధ్యాహ్న భోజన కార్మికులకు వాంకిడి ఎంపిపి ముండే విమలబాయి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు రాగా జావను అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ట్రస్ట్ తరపున రాగి జావాను మధాహ్న భోజన కార్మికులకు చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. స్వచ్ఛత పాటిస్తూ కూరగాయలను పరిశుభ్రంగా కడిగి మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. పిల్లలలో రక్త హీనత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి రోజు రాగి జావ అందించాలని, వంట గదులు, పాత్రలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు దీపక్ ముండే , వాంకిడి మండల విద్యాధికారి రాథోడ్ మానుకుమార్, సిఆర్పీలు సందీప్, విజయబాబు, వివిధ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 25 మంది యువకులు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 10 (మనం న్యూస్): వేములవాడ పట్టణంలో 25 మంది యువకులు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మర్రిపల్లి రాజు ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు సరిగా అందడం లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందన్నారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యువతి, యువకులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం యువకులకు నిరుద్యోగ వృద్ధి ఇస్తామని గద్దెనెక్కి మోసం చేశారని గుర్తుచేశారు. అందుకు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి సంక్షే పథకాలు కూడా ప్రజలకు అందుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, రూరల్ అధ్యక్షులు పెళ్లి కనకయ్య, నాయకులు చిలుక రమేష్, సంఘ స్వామి యాదవ్, కనికరపు రాకేష్, ఎల్లా గౌడ్ సాబీర్, భూమేష్, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తిని చాటడమే హర్ ఘర్ తిరంగా ఉద్దేశ్యం

### పంద్రాగస్టున ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

### ఎమ్మెల్యే ఆత్రం సక్కు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 10 (మనం న్యూస్)ః ప్రతి ఒక్కరిలో దేశభక్తిని చాటడమే హర్ ఘర్ తిరంగా ఉద్దేశ్యమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస్టల్ విభాగం ఆధ్వర్యంలో రానున్న పంద్రాగస్టు వేడుకలకు సంబంధించి 25 రూపాయలకు జాతీయ జెండాలను పంపిణీ చేస్తోన్న సందర్భంగా అధికారులతో కలిసి ముచ్చటించి జెండా ఆవశ్యకత వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంద్రాగస్టు రోజు ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉంచిన జెండాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిర్యాని పాక్స్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, నాయకులు గాయంగి మల్లేష్, గోపాల్ నాయక్, తపాల సిబ్బంది పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో

# అక్రమాలపై విచారణ జరిపించాలి

**ప్రభుత్వం స్పందించకపోతే యూనివర్సిటీని ముట్టడిస్తాం**

**అక్రమాల వివరాలతో త్వరలో గవర్నర్‌ను కలుస్తాం**

**ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి**

కరీంనగర్, ఆగస్టు 10 (మనం న్యూస్): శాతవాహన విశ్వవిద్యాలయంలో చోటుచేసుకుంటోన్న అక్రమాలపై తక్షణమే సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలతో విచారణ జరిపించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో పలువురు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీలో అనేక అక్రమాలు జరుగుతుంటే ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, మంత్రి గంగుల కమలాకర్ కనీసం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విశ్వవిద్యాలయంలో పరీక్షలు, ఫలితాలు, రాబడులు, ఖర్చులకు సంబంధించిన లెక్కలు యుజిసికి తప్పుడు వివరాలు పంపించి, యుజిసి గుర్తింపు తీసుకొచ్చారని ఆరోపించారు. యూనివర్సిటీ పరిధిలో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వైస్ ఛాన్సలర్ మల్లేశం, డాక్టర్ వన్నాల రమేష్ అవినీతి అక్రమాలపై విచారణ నిర్వహించి దోషులను శిక్షించడంతో పాటు విశ్వవిద్యాలయ సొమ్మును రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో జరుగుతోన్న అక్రమాల వివరాలతో త్వరలో గవర్నర్‌ను కలువనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి, పార్టీ నాయకులు కొక్కిరాల సత్యరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




**శాతవాహన యూనివర్సిటీ ముట్టడిస్తాం:**

**ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీధర్ రెడ్డి**

శాతవాహన యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేయకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున శాతవాహన యూనివర్సిటీ ముట్టడిస్తామని ఆలిండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నో రోజుల నుండి యూనివర్సిటీ సమస్యల పైన పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని హాస్టల్లో కానీ కాలేజీలో కానీ విద్యార్థుల సమస్యలు తీర్చడం లేదని ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి శాతవాహన యూనివర్సిటీ ముట్టడిస్తామని వంశీధర్ రెడ్డి అన్నారు.



## పద్మశాలి సేవా సంస్థాన్ నూతన కార్యవర్గం ఎన్నిక

వేములవాడ టౌన్, ఆగస్టు 10 (మనం న్యూస్): వేములవాడ పట్టణంలోని శ్రీ హనుమాన్ మార్కండేయ పద్మశాలి సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా వేముల శ్రీనివాస్, అధ్యక్షులుగా సిరిపురం రమేష్, ఉపాధ్యక్షులుగా కోడం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల ప్రసాద్, కోశాధికారి మద్దాల నరేష్, సహాయ కార్యదర్శి అల్లె నరేష్, కార్యవర్గ సభ్యులుగా కోడం గణేష్, చిలుకా దాస్, అడ్డగట్ల రాము, కోడం గణేష్, వేముల నగేష్, గోవింద్, నాగరాజులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు, అవధూత రజినీకాంత్, మార్కండేయ నగర్ భావన ఋషి సంఘం అధ్యక్షులు కొక్కుల వేణు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, పట్టణ పద్మశాలి ఉపాధ్యక్షులు కొక్కుల దేవయ్య, సేవా సంఘం నాయకులు బిల్లా కృష్ణహరి, వాసాల మధు, దోర్నాల నరేందర్, దేవేందర్, కొక్కుల అంజయ్య, వేముల సత్యం, కొండ బత్తిని సత్యం, సురేష్ రాజు కుల బాంధవులు పాల్గొన్నారు.

# రసమయి బాలకిషన్ తొలిపొద్దు పర్యటన

## బాధిత కుటుంబాలకు పరామర్శ

తిమ్మాపూర్, ఆగస్టు 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో గురువారం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ తొలిపొద్దు పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, పలువురు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందులో భాగంగా మక్తపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు తమ్మిశెట్టి మల్లయ్య, పోరండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రెడ్డి తిరుపతిరెడ్డి తల్లి వజ్రమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం పర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతం చంద్రమౌళి ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి రాగా ఎమ్మెల్యే పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, పోరండ్ల సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతి రెడ్డి, ఉపసర్పంచ్ కిన్నెర సతీష్, పర్లపల్లి ఎంపిటిసి సభ్యులు ముప్పిడి సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ సుద్దాల రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆసోద శ్రీనివాస్, పొన్నం అనిల్ గౌడ్, తాటిపల్లి చంద్రమౌళి, నాయకులు ఎల్లాల రమణారెడ్డి, ముస్కు మోహన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రావా రాజు, పారునంది జలపతి, రెడ్డి అంజిరెడ్డి, వంశీ లతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్**




భీంగల్, ఆగస్టు 10 (మనం న్యూస్): బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీయాదవ్ పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ జిల్లా పర్యటనలో భాగంగా నియోజకవర్గ అధ్యక్షులు ఆరేపల్లి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమీక్ష సమావేశాలకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అజీజ్ అన్సారి , రిత్విక్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా విక్కీయాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి, ఏర్గట్ల మండల అధ్యక్షులు రఫీ, కమ్మర్పల్లి మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు సందీప్, నవీన్, బద్దం రాజశేఖర్, రాజేష్, సాయిప్రసాద్, మనోజ్, నవీన్, శ్రీను, హరీష్, గణేష్, అనిల్, గగన్, ప్రదీప్ కుమార్, దీపక్, అర్బాజ్, పాల్గొన్నారు.

# సోమారపు సత్యనారాయణ సింగరేణి బాయి బాట

గోదావరిఖని, ఆగస్టు 10 (మనం న్యూస్): మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సోమారపు సత్యనారాయణ గురువారం సింగరేణి బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఆర్జి వన్ ఏరియా, వన్ ఇంక్లైన్ మైన్, ఆర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో కార్మికులను కలిసి మాట్లాడారు. బిజెపి సింగరేణి కార్మికులకు ఎప్పుడు వ్యతిరేకం కాదని, నరేంద్ర మోడీ కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చి, దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించానన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, గోదావరి నదిలో 20 బోర్లు వేసి 24 గంటలు రామగుండం నియోజకవర్గ ప్రజలకు, సింగరేణి కార్మికులకు దాహాన్ని తీర్చానని తెలిపారు. గోదావరి నదిలో డ్రైనేజ్ మురుగునీరు కలిసి రోగాల బారిన పడకుండా, మురుగునీటి శుద్ధి కేంద్రం కట్టించి డ్రైనేజ్ వాటర్ ఫిల్టర్ చేసి గోదావరి నది కలుషితం కాకుండా ఉండేలా ప్రాజెక్టు సిద్ధం చేసి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం కూరగాయల మార్కెట్, మున్సిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ కట్టించానని, పారిశుద్ధ కార్మికులకు నయ



పైసా తీసుకోకుండా చాలామంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించానని ,డివిజన్లో చెత్తా చెదారంతో పందులు స్వైర విహారం చేయకుండా,రోగాల బారిన పడకుండా ఎప్పటి కప్పుడు రిక్షాలను ఏర్పాటు చేసి ఇంటింటికి తిరుగుతూ చెత్త లేని,వార్డు డివిజన్ గా చేశానని వివరించారు. ఓపెన్ డ్రైనేజీల వల్ల ఈగలు,దోమల చేరి అనారోగ్యం బారిన పడకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను రూపకల్పన చేసి నిర్మాణం చేయించినట్లు, మున్సిపల్ కాంప్లెక్స్ ,శనివారం అంగడి, ఎన్టిపిసి ఆదివారము అంగడి, ప్రతి వీధిలో వీధిలైట్లు ఏర్పాటు చేయించినట్లు సత్యనారాయణ వివరించారు. సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నిర్మాణానికి కృషి చేస్తానని, సింగరేణి కార్మికులకు బట్టలు,బూట్లు, టోపీ బెల్టు, ఇతర వస్తువులు సింగరేణి యాజమాన్యం భరించి ఇచ్చేటట్టు హక్కును సాధిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ములుగూరు వీరన్న,సారంగపాణి, పిడుగు కృష్ణ ముదిరాజ్,సోమారపు లావణ్య అరుణ్ కుమార్, కోదాటి ప్రవీణ్, పత్తి సంజీవ్, డేవిడ్ రాజు,మంచి కట్ల బిక్షపతి,సాగి కిషన్ రావు,బద్రి దేవేందర్, కొమ్ము శ్రీను,బాసబోయిన వాసు,బుంగ మహేష్,అందే రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత మోర్చా ఆధ్వర్యంలో

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ఇల్లంతకుంట, ఆగస్టు 10 ( మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులకు రక్షణ లేకుండా పోతోందని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని కేవలం ఎంఐఎం పార్టీని సంతృప్తి పరిచేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను బలి తీసుకుందని ధ్వజమెత్తారు. ఫారూక్ అనే వ్యక్తి దళితులైన సోలంకి విజయ్ భార్య భవానిని వేధింపులకు గురి చేసిన ఘటనలో 20రోజుల క్రితం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. సదరు వ్యక్తి ఫారుక్ విజయ్, భవాని లను బెదిరింపులకు గురి చేస్తూ గర్భవతి అయిన భవాని పొట్టపై గ్రానెట్ రాయి వేసి చంపుతా అంటూ విజయ్పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. తమపై జరిగిన దాడి విషయమై విజయ్, భవాని పోలీస్ అధికారులను ఆశ్రయించగా బిఆర్ఎస్,ఎంఐఎం నాయకుల ఒత్తిడితో సదరు అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే విజయ్ గతవారం అదే పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో అశువులుబాసిన విజయ్ ఆత్మహత్య పూర్తిగా ప్రభుత్వ హత్యగా పరిగణిస్తూన్నామన్నారు. దళితుల పట్ల కపట ప్రేమ కాకుండా నిజమైన ఆదరణ ఉంటే వెంటనే ఫారుక్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని విజయ్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత దళిత కుటుంబ పక్షాన బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పరపు శ్రవణ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లారం ప్రసన్న, బీజేవైఎం మండల అధ్యక్షులు పుణ్ణి సంపత్, పట్టణ అధ్యక్షులు గంగం అనిల్, వజ్జెపల్లి శ్రీకాంత్, మండల అధికార ప్రతినిధి పుణ్ణి రాజు, ఒరగంటి చింటూ, దుర్మట్ల ప్రశాంత్, మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్లో ఎన్ఐఎ సోదాలు



కరీంనగర్ క్రైం, ఆగస్టు 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలో జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం దాడులు నిర్వహించడం సంచ లనంగా మారింది. నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సంస్థతో సంబంధాలున్నాయన్న అనుమానంతో నగరానికి చెందిన తబ్రేజ్ఖాన్ అనే వ్యక్తి ఇంటిపై గురువారం తెల్లవారు జామున 3:30 గంటల ప్రాంతంలో ఎన్ఐఎ అధికారులు దాడులు నిర్వహించారు. నగరంలోని హుస్సేనిపురాలోని తబ్రేజ్ఖాన్ నివాసంలో దాదాపు ఐదు గంటల పాటు సోదాలు నిర్వహించిన అధికారులు పలు కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం. కాగా తబ్రేజ్ఖాన్ ప్రస్తుతం దుబాయ్లో ఉంటుండగా, పిఎఫ్ఐతో సంబంధాలున్నట్లు తేలిన నేపథ్యంలో అతన్ని భారత్కు రప్పించే దిశగా అధికారులు చర్యలు చేపట్టనున్నారు.

## దళిత మోర్చా ఆధ్వర్యంలో

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కొత్తపల్లి, ఆగస్టు 10 (మనం న్యూస్): హైదరాబాద్లోని మలక్పేటకు చెందిన సోలంకి విజయ్ మృతికి కారణమైన బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు చెందిన గుండాలను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేస్తూ జిల్లా దళిత మోర్చా ఆధ్వర్యంలో గురువారం రేకుర్తి అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ దళితులపై బిఆర్ఎస్, ఎంఐఎం గుండాల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని హత్యలు, అత్యాచారాలు ఎన్ని జరిగినా బిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి సోలంకి విజయ్ ఆత్మహత్యకు కారణమైన ఎంఐఎం, బిఆర్ఎస్ గుండాలపై చర్య తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వానికి దళితుల ఓట్లపై ఉన్న చిత్తశుద్ధి దళితుల మానప్రాణాల పైన లేదని విమర్శించారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని దీనికి పూర్తి బాధ్యత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోవాలని,సోలంకి విజయ్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, గంగాధర మండల అధ్యక్షులు కోల అశోక్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్ , గంగాధర ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్ ,ఎస్సీ మోర్చా హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు బోరగల సారయ్య, బిజెపి అధికార ప్రతినిధి పేరుక మహేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ఆకుల మనోహర్, గోదని నరేష్ ,ప్రతాప్ రెడ్డి ,తూర్పాటి సాగర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకునికి కన్నీటి వీడ్కోలు



తిమ్మాపూర్, ఆగస్టు 10 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య తీవ్ర అనారోగ్య సమస్యలతో బుధవారం మృతి చెందారు. గురువారం తిమ్మా పూర్ మండలం లోని మక్త పెల్లిలో జరిగిన అంతిమయాత్ర కు బిజెపి నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గత 30 ఏళ్లుగా పార్టీ లో నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేసి, మండలంలోని అన్నీ రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తిగా పేరు సంపాదించుకొన్నారని గుర్తు చేసుకున్నారు. ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘన నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవారెడ్డి, సీనియర్ నాయకులు బాస సత్యనారాయణ, మీస అర్జున్ రావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, తిమ్మాపూర్, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, నగునూరి శంకర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావ్, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తుమ్మన పెళ్ళి శ్రీనివాస్ రావు, దన్నమనేని నర్సింగారావ్, రాజేశ్వర్ రావ్, గాండ్ల శ్రీనివాస్, సిపిఐ మండల అధ్యక్షులు బోయిని తిరుపతి, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మార్క మొండేశం తో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 10 (మనం న్యూస్): జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం అర్జుగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బోధకాలు వ్యాధి నివారణ కోసం ఐవర్ మేక్టిన్, డిఐసి, అల్బెండజోల్ మాత్రలను ఎంపిపి ముండే విమలా బాయి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ ఉప్రే, ఆరోగ్య సిబ్బంది రుక్మిణి, లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, మండల బిఆర్ఎస్ యువ నాయకులు దీపక్ ముండే, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం




కరీంనగర్, ఆగస్టు 10 (మనం న్యూస్): ఎల్జి ఎలక్ట్రానిక్స్, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఎల్జి డిస్ట్రిబ్యూటర్, ఎన్ఎన్ నైన్ స్టార్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల సహాయం కోసం గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాతలను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, సెక్రెటరీ రాధాకృష్ణ, డాక్టర్ ఎంఎల్ఎన్.రెడ్డి, ఎల్జి డిస్ట్రిబ్యూటర్స్ సలాం, జాఫర్, తిరుపతి, రవితేజ, సిబ్బంది పాల్గొన్నారు.

# అభయ్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించిన సిపి రెమా రాజేశ్వరి



గోదావరిఖని, ఆగస్టు 8 (మనం న్యూస్): ప్రయాణికులకు, మహిళలకు భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ మీ భద్రతే మా లక్ష్యం అనే నినాదంతో అభయ్ (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్ ను గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రయాణికులు, మహిళలు సురక్షితంగా, పూర్తి రక్షణతో ప్రయాణించేందుకు ఈ యాప్ ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఆపద సమయంలో అభయ్ యాప్ ను సద్వినియోగం చేసుకొని జరగబోయే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ప్రయాణ సమయాల్లో ఆకతాయిగా వ్యవహరించే డ్రైవర్ల ఆటకట్టించేందుకు వాహనాలకు క్యూ ఆర్ తో కూడిన యూనిక్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో మహిళల భద్రతకు భరోసా కలుగుతుందని, మహిళలు ఏ సమయంలోనైనా సురక్షితం గా ప్రయాణించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రయాణికులను ఆటో డ్రైవర్లు తప్పుదోవ పట్టించిన, మార్గం మళ్లించిన అసభ్యంగా ప్రవర్తించిన, మద్యం తాగి వాహనం నడిపిన, నిబంధన విరుద్ధంగా ఎక్కువ మందిని ఎక్కించుకున్న, రాష్ డ్రైవింగ్ చేసినట్లు అనిపించిన వెంటనే మీ మొబైల్ ఫోన్ లో అభయ్ అప్లికేషన్ ఓపెన్ చేసి ఆయా వాహనాల్లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేయాలన్నారు. వెంటనే మీరు ప్రయాణిస్తున్న వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కి చేరుతుందని,వెంటనే పోలీస్ సిబ్బంది అప్రమత్తమై వాహనాన్ని ట్రేస్ చేసి దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం అందిస్తారన్నారు.వారు వెంటనే అక్కడికి చేరుకుని ఆకతాయిల పని పడతారు ఇలా జరగబోయే నేరాలను కట్టడి చేయడంలో ఈ అప్లికేషన్స్ కీలకంగా పనిచేస్తుందని, ఇట్టి ఆధునిక సాంకేతిక క్యూఆర్ కోడ్ ఉండడం వల్ల డ్రైవర్లు తప్పు చేసేందుకు సైతం భయపడతారని, అదేవిధంగా ప్రయాణికులకు సైతం సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటామనే నమ్మకం కలుగుతుందన్నారు.ఈ యాప్ ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల, మహిళల భద్రత విషయంలో కీలకమైన క్యూఆర్ కోడ్ను ఆటోవాలాలు పక్కాగా వినియోగించేలా చర్యల్ని తీసుకోవడం జరుగుతుందని,ఆటో నంబరుతో పాటు వాహన చోదకుడికి సంబంధించిన పూర్తి వివరాలను అనుసంధానించిన క్యూఆర్ కోడ్ను అందచేయడం జరిగిందని తెలిపారు.ఆటోవాలాలు వాటిని తమ సీటు వెనుకభాగంలో ప్రయాణిస్తున్న వారికి కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుదీర్ కేకన్, అడిషనల్ డిసిపి ఏఆర్.రియాజ్ హుల్ హక్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాసరావు, మంచిర్యాల ఏసిపి తిరుపతిరెడ్డి, జైపూర్ ఎసిపి మోహన్, బెల్లంపల్లి ఏసిపి సదయ్య, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్ సి ఎస్‌సిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఈవో నాగమణి, ఏ ఆర్ ఏసిపిలు సుందర్రావు, మల్లికార్జున్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, సీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి ప్రతిభా పోటీల్లో చెల్పూర్ విద్యార్థుల ప్రతిభ



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 10 (మనం న్యూస్)ః జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, ఫ్యాషన్ షోలలో హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోగాల అంజయ్య తెలిపారు. గురువారం జమ్మికుంటలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనమండలి విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. బహుమతులు అందుకున్న వారిలో ఫ్యాషన్ షోలో వి చందన ప్రథమ బహుమతి చిత్రలేఖనంలో వి రవితేజ తృతీయ బహుమతి వ్యాసరచన పోటీల్లో మేరీ ఏంజెల్ తృతీయ బహుమతి సాధించి జ్ఞాపికను ప్రశంసా పత్రాలను కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కాగా విద్యార్థులు బహుమతి సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు వారిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ఎఎన్ఎంల మౌన దీక్ష



జగిత్యాల, ఆగస్టు 10 (మనం న్యూస్)ః కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లాలోని ఎఎన్ఎం లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద మౌన దీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ఏఎన్ఎం ల సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ మాట్లాడుతూ ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేసిన వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన మాదిరిగా తమను సైతం గుర్తించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజ్ చేస్తామని ఈనెల 15 వరకు ప్రభుత్వం నిర్ణయం తెలుపాలని లేకుంటే సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మిద్దె రాములుకు ఘన నివాళి



వేములవాడ టౌన్, ఆగస్ట్ 10 (మనం న్యూస్): జానపద రంగ గాయకులు మిద్దె రాములు జయంతి వేడుకలను పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు హాజరై, మిద్దె రాములకు నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో డాక్టర్ సి.నారాయణ రెడ్డి అంతటి గొప్ప వ్యక్తుల్లో మిద్దె రాములు సమానంగా ఉంటారన్నారు. రానున్న కాలంలో సినారే కళాభవన్ 10కోట్లతో ఆధునిక సౌకర్యాలతో నిర్మించబోతున్నామని, దీనివలన ఇక్కడి కళాకారులకు నిత్యం సాధన చేసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసామని అన్నారు. మిద్దె రాములు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా గొప్ప కళాకారులు కావడం సంతోషించాల్సిన విషయమన్నారు. మిద్దె రాములు జానపద రంగానికి ఎనలేని కృషి చేసి, ఎంతో మంది గుండెల్లో నిలిచిపోయారన్నారు. అలాంటి మహానుభావుడు అందరి గుండెల్లో ఎప్పుడు ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, జోగిని శంకర్, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, ప్రజా ప్రతినిధులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాదారుని కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు పంపిణీ



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 10, (మనం న్యూస్): ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి బ్యాంకు ఖాతాదారుడు ఆస రాజనర్సు కుటుంబ సభ్యులకు బ్యాంకు ప్రమాద బీమా పథకం కింద లక్ష రూపాయల చెక్కును అందించారు. గురువారం బ్యాంకులో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, తంగళ్ళపల్లి ఎంపిపి పడగల మానస, మండేపల్లి ఎంపిటిసి సభ్యులు బూస స్వప్నలు ముఖ్య అతిథిగా హాజరుకాగా, బ్యాంకు మేనేజర్ సమ్మెట శ్రీనివాస్ చేతుల మీదుగా మృతుని భార్య విజయకు లక్ష రూపాయల విలువ చేసే ప్రమాద బీమా చెక్కును అందించారు.

# మండల అర్చక సంఘం అధ్యక్షులుగా శివప్రసాద్



చిగురుమామిడి, ఆగస్టు 10 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండల ధూప దీప నైవేద్య ఆలయాల సంఘం చిగురుమామిడి మండల అధ్యక్షులుగా ఆకవరం మఠం శివప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు తిరునగరి వెంకటాద్రి స్వామి ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడిగా గుల్ల రాజన్న శర్మ, ప్రధాన కార్యదర్శిగా చిగురాల వంశీకృష్ణ, సహకార కార్యదర్శిగా బండోజు సదానందం, కోశాధికారిగా గంగు నాగేశ్వర శర్మ, ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస స్వామి, కార్యవర్గ సభ్యుడిగా పెందోట రత్నయ్య చారి ఎన్నికున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడికి, మానకొండూరు మండల అధ్యక్షుడు దేవరాజు ఆంజనేయ శర్మకు మండల కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## కెటిఆర్ పర్యటనను విజయవంతం చేసిన

# ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



### కెటిఆర్ ప్రసంగం మరింత ఉత్సాహాన్ని నింపింది

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 9 (మనం న్యూస్): నిజామాబాద్ నగరానికి అభివృద్ధి పథంలో నడిపిస్తూ మన్ననలు పొందుతున్నందుకు చాలా ఆనందం గా ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన కెటిఆర్ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండు మాసాల క్రితం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జిల్లా పర్యటన భాగంగా బహిరంగ సభలో పాల్గొన్నందుకు నిజామాబాద్ మిస్టర్ డెవలప్‌మెంట్ ఎమ్మెల్యేగా కితాబివ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా నిన్న జరిగిన బహిరంగ సభలో నగరాన్ని అభివృద్ధి చేసే మంచి ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా అని కెటిఆర్ గొప్పగా చెప్పడం తన ఆనందానికి హద్దు లేకుండా పోయిందన్నారు. నిజామాబాద్ నగర అభివృద్ధిపై ఆయన ఇచ్చిన కితాబు తనను ఎంతో ఆనందానికి గురిచేసిందన్నారు. తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి విషయాన్ని సభా వేదికపై మంత్రి కేటీఆర్ వివరించడం సంతోషాన్ని కలిగిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. వాస్తవానికి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, కవిత మార్గదర్శకంలో ఆయన సహాయ సహకారాలతో నిజామాబాద్ నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇందులో విజయవంతంగా అభివృద్ధి కార్యక్రమాలు జరగడం అందుకు తగ్గ ఫలితాలు రావడం ఎనలేని తృప్తిని అందిస్తోందని గణేష్‌గుప్తా ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కార్పొరేషన్‌కు 60 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన రాష్ట్ర పురపాలక మంత్రి కేటీఆర్ కి నగర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బెస్ట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్, బెస్ట్ వైకుంఠ ధామాలు అని స్వయంగా కేటీఆర్ వివరించడం మరింత స్ఫూర్తిని అందించిందని, వచ్చే ఎన్నికల్లో 55 వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించాలని స్వయంగా కేటీఆర్ ఆకాంక్షిస్తూ ప్రజలను కోరడం తనను ఎంతగానో ప్రోత్సాహాన్ని ఉత్సాహాన్ని అందించిందనీ మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ప్రజల సేవలో నిత్యం తరించేందుకు ఇంకా ఎక్కువగా పని చేసేందుకు కేటీఆర్ మాటలు నాకు కొండంత మద్దతును తెలియజేసిందన్నారు. రామన్నకు ఎల్లవేళలా నిబద్ధుడిగా ఉంటూ, పార్టీ కోసం, ప్రజల కోసం నిత్యం పనిచేయడానికి ముందుంటానని పేర్కొంటూ, కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కోమన్‌పల్లి విడిసిపై ఎసిపికి ఫిర్యాదు

ఆర్మూర్, ఆగస్టు 10 (మనం న్యూస్): తమను కుల బహిష్కరణ చేశారని పేర్కొంటూ కోమనపల్లి గ్రామానికి చెందిన గొల్ల కురుమ నాయకపోడుకు చెందిన 50 కుటుంబాలకు చెందిన ప్రజలు గురువారం విడిసిపై ఎసిపికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విడిసిల వల్ల ఎంతో ఇబ్బంది పడుతున్నామని, కిరాణా దుకాణంలో నిత్యావసర వస్తువులు కూడా ఇవ్వడం లేదని ఆటోలో కూడా ఎక్కించుకోవడం లేదని, ఊర్లో ఉన్న పిఎంపి డాక్టర్ కూడా వైద్యం చేయడం లేదని తెలిపారు. వేరే కులస్తులతో మాట్లాడ నివ్వడం లేదని, ఎవరైనా తమతో మాట్లాడితే వారికి పదివేల రూపాయల జరిమానా విధిస్తామని విడిసి ప్రకటించినట్లు వారు వాపోయారు. ఇకనైనా ఊరు బహిష్కరణ వెంటనే రద్దు చేయాలని వారు కోరారు. జిల్లా మహిళా యాదవ సంఘం అధ్యక్షురాలు మంజుల యాదవ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఇలా బహిష్కరించడం చాలా ఘోరమైన చర్య అని పేర్కొన్నారు. వెంటనే వారిపై బహిష్కరణ ఎత్తివేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని, వారిపై అవసరమైతే న్యాయం కోసం కోర్టుకు వెళ్లనున్నట్లు చెప్పారు. ఈ విడిసి వ్యవస్థ నిజామాబాద్ జిల్లాలోనే ఉంది తప్ప, ఎక్కడ లేదు వీరి ఆగడాలు జిల్లాలో రోజురోజుకు ఎక్కువైతున్నాయి తప్ప తగ్గడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ నాయకపోడు కుటుంబాలు పాల్గొన్నారు.



# నిజామాబాద్

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



భీంగల్, ఆగస్టు 10 (మనం న్యూస్): భీంగల్ మండలం గోన్‌గొప్పుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు విసుగు చెంది, మంత్రి ప్రశాంత్ రెడ్డి నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తల కృషితో రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ఇకముందు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోదిరే స్వామి, నాయకులు కుంట రమేష్, పల్లె శేఖర్, లింబాద్రి, దేవున్‌పల్లి సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తుల ఆక్రమణపై కలెక్టర్‌కు కాంగ్రెస్ వినతి పత్రం



కరీంనగర్, ఆగస్టు 10 (మనం న్యూస్): స్థానిక మంత్రి గంగుల కమలాకర్ ఆక్రమించిన ఖాజీపూర్‌లోని వక్ఫ్ బోర్డు ఆస్తులను తిరిగి అప్పగించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్ సమ్మ ద్ నవాబ్ కలెక్టర్ గోపికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు యం.డి తాజుద్దీన్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, నాయకులు ఇమ్రాన్, ఇర్ఫాన్, నవాజ్, లయీక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 10 (మనం న్యూస్): బాల వికాస స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గురువారం సిర్సపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ హస్పిటల్ సహకారంతో ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు సంధ్యారాణిచే దాదాపు 300 మందికి బిపి, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య, తేజు మాట్లాడుతూ స్త్రీలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి రోగాలకు ఉచితంగా వైద్యం నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ సువర్ణ మాట్లాడుతూ తమ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు పరీక్షలు జరిపి మందులు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస కో-ఆర్డినేటర్లు ఖాజాబీ, టి.లీలా, మమత పాల్గొన్నారు.